నమస్తే తెలంగాణ
జోగులాంబ గద్వాల వనపర్తి
5 | మహబూబ్‌నగర్, శుక్రవారం 22 నవంబర్ 2024 | JOGULAMBA GADWAL WANAPARTHY

ఇదేం నిర్వాకం..?

- ఒకే బెడ్‌పై ఇద్దరిద్దరు విద్యార్థులు
- మక్తల్ దవా ఖానలో బెడ్ల కొరత

మక్తల్, నవంబర్ 21 : మాగ నూర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైన చికిత్సకోసం బుధవారం రాత్రి మక్తల్ ప్రభుత్వ దవాఖానకు తీసుకువచ్చారు. కాగా దవాఖానలో సరిపడా బెడ్లు లేక పోవడంతో వైద్య సిబ్బంది ఒకే బెడ్‌పై ఇద్దరిద్దరు విద్యార్థులను పడుకోబెట్టి చికిత్సలు అందించారు. అసలే అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యాన్ని అందించి నయం చేయాల్సి ఉండగా దవా ఖానలో బెడ్ల కొరత కారణంగా ఒకే బెడ్‌పై ఇద్దరిద్దరు విద్యార్థులను పడుకోబెట్టి చికిత్సలు చేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనికి తోడు మెరుగైన వైద్య సేవలు అందించక పోవడంతో చేసేది లేక విద్యార్థులను వారి తల్లిదండ్రులు జిల్లా దవాఖానకు తరలించారు.

ఒకే బెడ్‌పై పడుకున్న ఇద్దరు విద్యార్థులు

మహబూబ్‌నగర్ దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం

రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా?

- మధ్యాహ్న భోజనం వికటిస్తున్నా కనీస జాగ్రత్తలు పట్టవా..?
- విద్యార్థులు దవాఖానలో చేరితే.. మళ్లా పురుగుల టిఫిన్ పెడ్తారా?
- సీఎం రేవంత్ సొంత జిల్లాలో ఇలాంటి పరిస్థితా..?
- ప్రశ్నిస్తే కేసులు పెడుతున్న ప్రభుత్వం : మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మహబూబ్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే చిట్టెంతో కలిసి విద్యార్థులకు పరామర్శ

సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వారు తెలుసుకున్నారు. అయితే విద్యార్థులు తాము అనారోగ్యంతో దవాఖానకు వస్తే ఇక్కడ ఉదయం టిఫిన్ కూడా పురుగులతో కూడినదే పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే సూపరింటెండెంట్ సంపత్‌కుమార్ సింగ్‌ను విద్యార్థులకు పురుగులతో కూడిన టిఫిన్ ఎలా పెడతారని నిలదీశారు. వెంటనే విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం దవా ఖాన ఆవరణలో విలేకరులతో మాజీ మంత్రి మాట్లాడుతూ పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై మహబూబ్‌నగర్ దవా ఖానకు వస్తే ఇక్కడ పురుగుల ఉప్మా పెట్టారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. పేద ప్రజల కోసమే కష్టపడి పోరాటాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నాం, కానీ ఇప్పుడు వారే ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు నాణ్యమైన భోజనం అందించాలని, మేము అధికారంలో ఉన్నప్పుడు డైట్ చార్జీలు పెంచి ఇచ్చామని, తీరా పురుగుల అన్నం పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడంతోపాటు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దవాఖానల్లో మందులు, వైద్యులు కొరత ఏర్పడిందన్నారు. దీని వల్ల పేదలకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో దవా ఖానలో ఆక్సిజన్ ప్లాంట్లు, బెడ్లు, మందులు అన్ని రకాలుగా వసతులు కల్పిస్తే కనీసం నిర్వహణ చేసుకొనే పరిస్థితి కూడా లేదన్నారు. పురుగుల టిఫిన్‌పై ప్రతిపక్ష నాయకులు ఉట్టిగానే దుమ్మెతిపో స్తున్నారని అంటున్నారని, ప్రత్యక్ష సాక్షంగా మీ దవాఖాన వైద్య సిబ్బంది ఉన్నారని తెలుసుకోవాలని అన్నారు. అక్కడ భోజనం వికటించి వచ్చిన విద్యార్థులకు మళ్లీ అదే మాదిరిగా పురుగులతో కూడిన టిఫిన్ పెట్టడంతో మళ్లీ వాళ్ల పరిస్థితి ఏమైతుండే అని, మరీ ఇంత నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. జాగ్రత్తలు తీసుకోకుండా వైద్యసేవలు ఎలా అందిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు గమనిస్తున్నారు, తిరగబడే రోజులు వస్తున్నా యని తస్మాత్ జాగ్రత్త అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు. ఈ ప్రభుత్వం ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెట్టడం, నిర్బంధించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చదివించాలంటే విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారన్నారు. నిన్న 500 మంది విద్యార్థులు ఉండే మాగనూర్ పాఠశాలలో కొద్ది మందే అస్వస్థతకు గురయ్యారు. మొత్తం విద్యార్థులు అస్వస్థతకు గురైతే పరిస్థితి ఎలా ఉండేదో తలుచుకుంటేనే ఒళ్లు జలదరిస్తుందన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. విద్యార్థులకు అండగా ఉండి వారి తరపున ప్రభుత్వంతో పోరాటం చేస్తామని ఎవరూ ఆందోళనకు గురికావద్దని విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నిన్న మాగనూర్ పాఠశాలలో కలుషిత ఆహారం తిని 35మంది అనారోగ్యానికి గురికావడం బాధాకరం అన్నారు. అస్వస్థతకు గురై జిల్లా దవా ఖానకు వైద్యం కోసం వస్తే ఇక్కడా అదేరకంగా పురుగుల టిఫిన్ పెట్టడం దురదృష్టకరం అన్నారు. విద్యార్థుల ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాటం ఆడడం ముమ్మాటికీ తప్పే, దీనిపై వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి వెంటనే సమాధానం చెప్పాలన్నారు. మీకు పిల్లలు ఉన్నారు. ఇదే ఆహారం పెట్టండి అప్పుడు తెలుస్తుంది నొప్పి, పేద పిల్లలు అంటే ఆటలా? పిల్లలు దేవుళ్లతో సమానం, వారిపై నిర్లక్ష్యం వహించడం సహించలేనిదని దీనిపై విచారణ నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాలం చెల్లిన బియ్యంతో అన్నం..

విద్యార్థులకు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం కాగా, ఈ ఏడాది జనవరిలో మక్తల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో కాలం చెల్లిన బియ్యంతో మధ్యాహ్న భోజనం వడ్డించారు. దీంతో విద్యార్థులు ఈ అన్నాన్ని మేం తినలేమని ఖాళీ కడుపుతో ఇంటిబాట పట్టిన ఘటనలో అప్పట్లో చర్చనీయాంశమైంది. ఎక్కువ శాతం జెడ్పీహెచ్‌ఎస్‌లకు గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు వస్తుండడంతో పాఠశాలలో వంట ఏజెన్సీ వారు వండిన నాణ్యత లేని అన్నం తినలేక కడుపు మాడ్చుకొని వారి స్వగ్రామాలకు వెళ్లలేక పస్తులు ఉండి సాయంత్రం ఇంటికి చేరుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఏదేమైన ప్పటికీ పాఠశాలలో విద్యార్థులకు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాల్సి ఉండగా అటు అధికారులు ఇటువంటి ఏజెన్సీ వాళ్ల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సక్రమంగా అందడం లేదని ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి.


మాగనూరు స్కూల్‌లో అన్నంలో పురుగులు రావడంతో పారబోస్తున్న విద్యార్థులు

రేవంత్‌రెడ్డి ఇలాకాలో..
సీఎం రేవంత్ ప్రాతినిధ్యం వహిస్తున్న నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలంలోని నాచారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పురుగుల అన్నమే పెడుతున్నారు. ఆ అన్నం తినక శనివారం విద్యార్థినులు నిరసన తెలిపారు. తాండూర్ - మహబూబ్‌నగర్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఉదికీ.. ఉదకని, పురుగుల అన్నం, నాణ్యతలేని భోజనం పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
నాచారం కేజీబీవీలో పురుగుల అన్నం వచ్చిందంటూ రోడ్డెక్కిన విద్యార్థులపై 'నమస్తే'లో వచ్చిన కథనం (ఫైల్)

బకెట్‌లో పురుగుల అన్నం పారబోసిన జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

పురుగులే పరమాన్నం!

- విద్యార్థులకు నాణ్యత లేని భోజనం అందజేత
- నారాయణపేట జిల్లాలో ఏడాదిలోనే ఐదు ఘటనలు
- కాంగ్రెస్ ప్రభుత్వంలో కొరవడిన భోజన నాణ్యత
- విద్యార్థుల జీవితాలతో అధికారుల చెలగాటం
- సీఎం సొంత జిల్లాలో పట్టింపేదీ?

నారాయణపేట, నవంబర్ 21 : కేసీఆర్ హయాంలో విద్యార్థుల భోజన పథకంలో ఎంతో నాణ్యత పాటిస్తూ వచ్చేవారు. చిన్నపాటి పొరపాట్లు కూడా రాకుండా జాగ్రత్త పడుతూ వచ్చేవారు. కానీ కాంగ్రెస్ పదకొండు నెలల పాలనలో మధ్యాహ్న భోజనం నాసిరకంగా వండివడ్డిస్తున్నారనే అపవాదును మూటకట్టుకుంది. అందుకు గత పద కొండు నెలల కాలంలో ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఐదు ఘటనలు ఒక్క నారాయణపేట జిల్లాలో వెలుగు చూశాయి. అన్నంలో పురుగులు రావడం, ఉడికి ఉడకని అన్నం వడ్డించడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. సీఎం రేవంత్ సొంత జిల్లాలోనే ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి జిల్లాల్లోనే విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వైనంపై ఉన్న తాధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతో ఉందని పలు వురు విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల వారు కోరుతున్నారు.

సీఎం సొంత నియోజకవర్గంలో రోడ్డెక్కిన కేజీబీవీ విద్యార్థులు

ఉడికీ ఉడకని అన్నం.. నీళ్ల చారుతో ప్రతినిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నారాయణపేట జిల్లాలోని సీఎం రేవంత్ సొంత ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని కోస్గి మండలంలోని నాచారం వద్ద ఉన్న కేజీబీవీ విద్యార్థినులు గత ఆగస్టు నెల 31వ రోజున రోడ్డెక్కారు. కేజీబీవీలో మెనూ పాటించడం లేదని, తమకు న్యాయం చేయాలని తాండూర్ - మహబూబ్‌నగర్ రోడ్డుపై విద్యార్థినులు బైఠాయించారు. కలెక్టర్ రావాలి, న్యాయం చేయాలి, కలుషిత ఆహారం వద్దు- పౌష్టికాహారం ముద్దు అంటూ నినాదాలు చేస్తూ మూడు గంటల పాటు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. వెంటనే ఉన్నతాధికారులు అక్కడికి చేరుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తానని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి పరిస్థితి ఇలా ఉంటే మిగతా మండలాల పరిస్థితి ఏమిటనే ప్రశ్న అప్పట్లో తలెత్తింది.

వరుస ఘటనలతో బెంబేలు..

కోస్గి ఘటన జరిగి మూడున్నర నెలలు కూడా కాలేదు.. తిరిగి మాగనూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇలాంటి ఘటనలు ఇటీవల రెండు సార్లు వెలుగు చూశాయి. పది నెలల కిందట కూడా ఇదే విధంగా అన్నంలో పురుగుల వచ్చిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇదే పాఠశాలలో ఈ ఏడాది సెప్టెంబర్ 11 ఉడకని అన్నం పెడుతున్నారని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో ఈ ఘటన తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై అప్పట్లో కలెక్టర్ విచారణ చేపట్టారు. ఈ ఘటన మరువకముందే ఈ ఏడాది జనవరిలో మక్తల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో కాలం చెల్లిన బియ్యంతో మధ్యాహ్న భోజనం వడ్డించారు. దీంతో విద్యార్థులు ఈ అన్నాన్ని మేం తినలేమని ఖాళీ కడుపుతో ఇంటిబాట పట్టిన ఘటనలో అప్పట్లో చర్చనీయాంశమైంది. ఎక్కువ శాతం జెడ్పీహెచ్‌ఎస్‌లకు గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు వస్తుండడంతో పాఠశాలలో వంట ఏజెన్సీ వారు వండిన నాణ్యత లేని అన్నం తినలేక కడుపు మాడ్చుకొని వారి స్వగ్రామాలకు వెళ్లలేక పస్తులు ఉండి సాయంత్రం ఇంటికి చేరుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఏదేమైనప్పటికీ పాఠశాలలో విద్యార్థులకు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాల్సి ఉండగా అటు అధికారులు ఇటువంటి ఏజెన్సీ వాళ్ల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సక్రమంగా అందడం లేదని ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి.

సొంత ఖర్చులతో వండించిన భోజనాన్ని విద్యార్థినులకు వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

- మాగనూరులో విద్యార్థులకు పురుగుల అన్నం
- తినకుండా బయటపడిన విద్యార్థులు
- ఆదేశాలు పట్టించుకోక పోవడంతో కలెక్టర్ ఆగ్రహం
- డీఈవో, హెచ్‌ఎం, ఫుడ్ ఇన్‌చార్జి సస్పెన్షన్
- వంట ఏజెన్సీ రద్దు.. పలువురికి మెమోలు జారీ
- మాజీ ఎమ్మెల్యే చిట్టెం సొంత ఖర్చులతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డింపు

ఊట్కూర్, నవంబర్ 21 : మాగనూరు జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం మధ్యాహ్న భోజనం తిన్న వందమంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో దవా ఖానలో చేరారు. తీవ్ర అస్వస్థతకు గురైన 15 మంది విద్యార్థులు మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానలో చికిత్స పొందుతున్నారు. మాగనూరు మండలంలో మూడు జెడ్పీహెచ్ఎస్‌లు, 4 ప్రాథమికోన్నత , 17 ప్రాథమిక, కస్తూర్బా పాఠశాలలో 2,950 మంది విద్యార్థులు చదువుతున్నారు. మధ్యాహ్న భోజనం వండే వంట ఏజెన్సీలకు సైతం నెలల తరబడి బిల్లులు చెల్లించకపోవడంతో స్థానికంగా కిరాణా దుకాణాల్లో దొరికే నాసిరకం కోడి గుడ్లు, సరుకులను అప్పుకు తెచ్చి భోజనం వడ్డిస్తున్నారని, విద్యాశాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ మేరకు గురువారం పాఠశాల సందర్శనకు వచ్చిన అధికారులను పలు సమస్యలపై వారు నిలదీశారు.

మధ్యాహ్న భోజనంలో మళ్లీ పురుగులు

మాగనూర్ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల ఫుడ్ పాయిజనం నేపథ్యంలో సంబంధిత హెచ్‌ఎం, ఇన్‌చార్జి ఎంఈవో మురళీధర్‌రెడ్డి, ఫుడ్ ఇన్‌చార్జి ఉపాధ్యాయుడు బాబుపై అధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. వంట ఏజెన్సీని రద్దు చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వికటించి అనారోగ్యానికి గురి కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్‌గా పరిగణించారు. బాధ్యులపై సీఎం చర్యలకు ఆదేశించగా గురువారం ఉదయం కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాఠశాలలో విచారణ నిర్వహించారు. ఆర్డీవో సమక్షంలో వంట ఏజెన్సీ బాధ్యతను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి మధ్యాహ్న భోజనం వడ్డించారు. ఇదే సమయంలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాఠశాలలో భోజనాన్ని పరిశీలించారు. అన్నంలో మళ్లీ పురుగులు రావడంతో అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. ఓ పక్క విద్యార్థులు దవా ఖానలో చికిత్స పొందుతుంటే.. అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తూ పురుగుల అన్నం వడ్డించడం ఏమిటని నిలదీశారు. అనంతరం ఆయన సొంత ఖర్చులతో బియ్యం తెప్పించి వండించిన భోజనాన్ని వడ్డించారు.

డీఈవో సస్పెన్షన్, పలువురికి షోకాజ్ నోటీసులు

మాగనూర్ జెడ్పీహెచ్ఎస్‌కు కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఉదయం 9:30కు చేరుకుని మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యార్థులు, తల్లిదండ్రులతో విచారణ జరిపారు. భోజనంలో కుళ్లిన గుడ్లు, ఉడికీ ఉడకని అన్నం వడ్డించారని, వంట ఏజెన్సీల నిర్లక్ష్యంతోనే ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం బియ్యాన్ని పరిశీలించారు. దగ్గరుండి భోజనం వడ్డించేందుకు ఏర్పాట్లు చేయాలని డీఈవో అబ్దుల్‌ఘని, ఆర్డీవో రాంచందర్, ఎంపీడీవో రహిమ తబ్దీన్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నీలిమను ఆదేశించి వెళ్లిపోయారు. కాగా, కలెక్టర్ ఆదేశాలను అధికారులు బేఖాతరు చేస్తూ యథావిధిగా పురుగుల అన్నంపెట్టారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో సాయంత్రం 5 గంటలకు జిల్లా అడిషనల్ కలెక్టర్ బెన్‌షాలాం పాఠశాలను సందర్శించి విచారణ జరిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన డీఈవో అబ్దుల్‌ఘనిని సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. ఈ క్రమంలోనే ఆర్డీవో రాంచందర్, ఎంపీడీవో, రహిమ తబ్దీన్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నీలిమ, సివిల్ సప్లయ్ అధికారి దేవదాసులకు షోకాజ్ నోటీలను జారీ చేశారు.

రుచిచూడాల్సిందే..

- ఉపాధ్యాయులు చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలి : కలెక్టర్ సిక్తా పట్నాయక్

మాగనూరు, నవంబర్ 21 : విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని ఉపాధ్యాయులు ముందుగా రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మాగనూరు జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం మధ్యాహ్న భోజనం కలుషితమై విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై గురువారం కలెక్టర్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది, స్టోర్ రూం, వంటకు వినియోగించే సరకులు, గిన్నెలను ఆమె పరిశీలించి వంట ఏజెన్సీ వారికి సూచనలు చేశారు.

నాణ్యత లేని అల్పాహారం

- మహబూబ్‌నగర్ జనరల్ దవా ఖానలో దారుణం
- ఆందోళన నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు

మహబూబ్‌నగర్, నవంబర్ 21 : మాగనూర్ పాఠశాలలో భోజనం వికటించి చికిత్స కోసం మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానలో చేరిన విద్యార్థులకు ఇవాళ ఉదయం అల్పాహారం అందించగా అందులోనూ పురుగు లు వచ్చిన దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. నిన్న మాగనూరు జెడ్పీహెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజనం వికటించి 35 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితి విషమించడంతో వారందరినీ మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ దవా ఖానకు తరలించారు. సాక్షాత్తు సీఎం సొంత జిల్లాలోనే అనారోగ్యానికి గురైన చిన్నారులకే మళ్లీ పురుగుల టిఫిన్ పెట్టడంపై అందరూ అవాక్కయ్యారు. విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించినా దవాఖాన సిబ్బంది మాత్రం పురుగుల అన్నం పెట్టి తమ పైశాచిక నైజాన్ని బయట పెట్టుకున్నారు. ఉదయం పండ్లు ఇచ్చిన వైద్య సిబ్బంది కొద్ది సేపటికే కిచిడిని అల్పాహారంగా అందించారు. అందులోనూ పురుగులు కనిపించడంతో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఎవరూ టిఫిన్ తినకుండా చెత్తబుట్టలో పడేశారు. దీనిపై వెంటనే దవాఖాన సూపరింటెండెంట్ సంపత్‌కుమార్ సింగ్‌కు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా చిన్న పిల్లల వార్డు ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. అయితే చావుబతుకుల మధ్య విద్యార్థులు ఉంటే.. వారికి పురుగుల కిచిడి అందించిన వైద్య సిబ్బందిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదంతా దవా ఖాన సూపరింటెండెంట్ నిర్లక్ష్యమేనని ఆరోపణలు వస్తున్నాయి.

పురుగుల టిఫిన్ పెట్టారు..

నిన్న మా పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురయ్యాం. దవా ఖానలో చికిత్స కోసం వస్తే ఇక్కడ మాకు పురుగుల కిచిడి పెట్టడంతో వాంతులు అయ్యాయి. జిల్లా దవా ఖానలో మెరుగైన వైద్య సేవలు అందుతాయని వస్తే మంచిగా ఆహారం ఇవ్వడం లేదు.

- ప్రియాంక, 9వ విద్యార్థిని, మాగనూర్

వడ్ల కొనుగోలు సెంటర్‌లో ఘర్షణ

- ఎమ్మెల్యే, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ వర్గాల మధ్య తోపులాట
- ఆధిపత్యం కోసం పట్టుబిగింపు
- పట్టించుకోని డీఆర్‌డీఏ అధికారులు
- నిలిచిన కొనుగోలు.. రైతుల ఇక్కట్లు

గద్వాల, నవంబర్ 21 : ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది. ధాన్యాన్ని మేమంటే మేమే కొనుగోలు చేస్తామంటూ ఆధిపత్యం కోసం అధికార పార్టీలోని రెండు వర్గాల మహిళా గ్రూపులు బాహాబాహీకి దిగాయి. దీంతో కేంద్రం ప్రారంభోత్సవం వాయిదా పడింది. వాస్తవంగా సంబంధిత శాఖ అధికారులు దగ్గరుండి కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి. కానీ ఇక్కడ అలా జరగలేదు. అధికారులు లేకుండానే గ్రామస్తులు సెంటర్ ప్రారంభానికి ఏర్పాట్లు చేసుకున్నారు. ప్రారంభం వాయిదా పడడంతో ధాన్యం తెచ్చిన రైతులు అవస్థలు పడ్డారు.

గద్వాల మండలం బీరెల్లి గ్రామంలో గురువారం ఎమ్మెల్యే వర్గానికి చెందిన పూజిత, గాంధీ, ఇతర మహిళా సంఘాలు ధాన్యం కొనుగోలు చేయడానికి ఈ నెల 19న కలెక్టర్, డీఆర్‌డీవో అనుమతులిచ్చారు. అయితే, గతంలో మాకు అనుమతులిచ్చారని మేమే కొనుగోలు చేస్తామని సరిత వర్గమైన నెహ్రూ, మదర్ థెరిస్సా, వెలుగు సంఘాల వారు ఎమ్మెల్యే వర్గంతో వాదనకు దిగారు. ఇరువర్గాల తోపులాటతో ఘర్షణకు దిగారు. కొనుగోళ్లు ప్రారంభించడానికి ప్రయత్నిస్తుడంతో మరో వర్గం కాంటాను ఎత్తుకెళ్లి వేరే చోట పడేశారు. గ్రామ పెద్దలు జోక్యం చేసుకొని తోపులాటను నిలువరించారు. జిల్లాలో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా 39 చోట్ల ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. అయితే గ్రామాల్లో ఐకేపీ ద్వారా ఒకే గ్రూపునకు రెండు సీజన్లు(యాసంగి, వానకాలం) కొనుగోలు చేసే అవకాశం ఉండడం తోపాటు గ్రామంలో పెద్దల సమక్షంలో ఒక్కో సామాజిక వర్గానికి సంబంధించిన ఒక గ్రూపునకు ఓ సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత అప్పగించేవారు. ఈ ఏడాది కొత్త సంఘానికి బాధ్యతలు అప్పగించాలని మహిళా సంఘాల తీర్మానం మేరకు అధికారులు కేటాయించారు. అయితే, గతేడాది కొనుగోలు చేసిన మహిళా సంఘానికే ఈసారి కూడా సెంటర్ ఇవ్వాలని పట్టుబట్టారు. రాజకీయ కారణంగానే వేరే మహిళా గ్రూపునకు ఇచ్చారని పాత మహిళా గ్రూప్ సభ్యులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇంత జరిగినా అధికారులు అక్కడికి వెళ్లకపోవడం గమనార్హం. ప్రభుత్వమే కేంద్రాలను ఏర్పాటు చేస్తే.. అదే పార్టీ నేతలు కొనుగోలు సెంటర్‌లో ఘర్షణ పడుతున్న నాయకులు

కొనుగోలు సెంటర్‌లో ఘర్షణ పడుతున్న నాయకులు

రెండు గ్రూపులుగా విడిపోయి గొడవకు దిగడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయం మీరు చేసుకోవాలని కొనుగోలు కేంద్రాలపై మీ పెత్తనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయితీ

మాకంటే మాకు అనుమతిచ్చారని.., మేమే కొనుగోలు చేస్తామని ఇరు వర్గాల తోపులాట రూరల్‌పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నది. దీంతో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నట్లు తెలిసింది.

గొడవ మా దృష్టికి రాలేదు : డీపీవో

ఇరువర్గాలు ఘర్షణ పడి కొనుగోళ్లు నిలిచిపోయిన విషయంపై డీపీవో రామ్మూర్తిని వివరణ కోరగా.. గొడవ మా దృష్టికి రాలేదని చెప్పారు. తాను ఇప్పుడే సోషల్ మీడియాలో చూసానన్నారు. ఘటనా స్థలానికి వెళ్లమంటారా అని ప్రశ్నిస్తే.. లేదు, అయినా అది పై అధికారులు చూసుకుంటారని సమాధానమిచ్చారు.

విజిలెన్స్ డీజీపీకి జ్ఞాపిక అందజేస్తున్న డీఐజీ, ఎస్పీ

క్రమశిక్షణ ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది

- విజిలెన్స్ డీజీపీ శ్రీనివాస్‌రెడ్డి

జడ్చర్ల, నవంబర్ 21 : క్రమశిక్షణ ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుందని విజిలెన్స్ డీజీపీ, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్స్ అఫీషియో రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కొత్త కోట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జడ్చర్లలోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 270 మంది సివిల్ పోలీసులు తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ఆయన పోలీసు శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ముందుగా ఆయన శిక్షణ పూర్తిచేసుకున్న పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం కత్తి మీద సాములాంటిదని అన్నారు. ఎవరు ఏ చిన్న తప్పుచేసినా దానిని పోలీసు శాఖకు మొత్తం ఆపాదించే ప్రమాదం ఉందని, ప్రతిఒక్కరూ విధులను, బాధ్యతతో నిర్వర్తిస్తూ ప్రతిక్షణం అప్రమత్తతతో మెలగాలన్నారు. ప్రజలకు పోలీసు శాఖపై ఉన్న గౌరవం దేశంలోని మరి ఏ శాఖపై లేదని, పోలీసు వృత్తిలో తన 30 ఏండ్ల అనుభవంతో చెబుతున్నానని గుర్తు చేశారు. పోలీసుల త్యాగాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు కంటినిండా నిద్రపోవడానికి పోలీసులు కంటిమీద కునుకు లేకుండా పనిచేస్తున్నారని, ప్రజలు పండుగల